# నేడు మందకృష్ణ మాదిగ రాక

**కొడంగల్ రూరల్, ఆగస్టు 1 (ప్రభాతవార్త)ః**
వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌లను పెంచాలని శనివారం కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో నిర్వహించే మహా గర్జనకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ రానున్నట్లు వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నాయకులు అందె రాంబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. శనివారం కొడంగల్‌లో నిర్వహించే మహాగర్జన సభకు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్‌పీ నాయకులు నాగరాజు, శివ, నరేంద్ర, నర్సయ్య, ఆనంద్, ప్రశాంత్, మల్లికార్జున్, అంబేడ్కర్ సంఘం నాయకులు రమేశ్‌బాబు, శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకాశ్, అంజి, మధు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# గోసాయిగూడలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**మేడ్చల్, ఆగస్టు 1. ప్రభాతవార్త ః**
మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గోసాయిగూడ గ్రామంలో నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగిం ది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్య క్షుడు భాస్కర్ యాదవ్, మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ సర్పంచ్ బాబు యాదవ్, నాయకులు పాల్గొన్నారు.



గోసాయిగూడలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి





# డీసీసీ పీఠం దక్కేదెవరికో?

**రంగారెడ్డి అర్బన్,ఆగస్టు1,ప్రభాతవార్త:-** కాంగ్రెస్‌లో పదవుల పండగకు రంగం సిద్ధమైంది. దీంతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కనుందనే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. వారం రోజుల్లోగా రాష్ట్రంలోని కార్పొరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్ పోస్టుల భర్తీతోపాటు ఇతర నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించిందని సమాచారం. దీనికోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు పేర్ల చొప్పున పార్టీ నాయకత్వం సేకరించి వారిని ఆయా పదవుల్లో భర్తీ చేయాలని నిర్ణయించారు. వారం రోజుల్లో పార్టీ గ్రామ, మండల, జిల్లాస్థాయి కమిటీలను ప్రకటించాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడెవరవుతారన్నది చర్చనీయాంశంగా మారింది.

**-కాంగ్రెస్‌లో పదవుల పండగ**
**-ఒకటి రెండు రోజుల్లో నామినేటెడ్ పదవులు**
**-డిసిసి అధ్యక్షుడిని మార్చే విషయంలో తర్జనభర్జన**

**- స్థానిక ఎన్నికల ముందా.. తర్వాతా?**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డీసీసీ అధ్యక్షులను ప్రస్తుతం మార్చాలా లేక స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత మార్చాలా అన్న విషయంలో నాయకత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని తెలుస్తున్నది. ప్రస్తుతం ఉన్న డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి కార్పొరేషన్ ఎన్నికయ్యారు. చైర్మెన్‌గా తమ విధులు నిర్వహించే క్రమంలో పార్టీ పని ముందుకు సాగడం లేదనే అభిప్రాయంతో అధ్యక్షులను మార్చాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు, ఆ తర్వాత మూడేళ్లలోగానే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో పటిష్టమైన కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని అధిష్ఠానం భావిస్తోంది. క్షేత్రస్థాయిలో కొత్త రక్తాన్ని నింపి పలు కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలని అనుకుంటోంది. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించిన దశలో వారిని మార్చాలా వద్దా అని ఆలోచిస్తున్నట్లు సమాచారం. జిల్లాలకు కమిటీలు అలాగే ఉంచి జిల్లా అధ్యక్షులను మాత్రం కొత్త వారిని తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.వారం రోజుల్లో ఈ కమిటీల్లో ఒక్కో నియోజకవర్గం నుంచి ఇద్దరు చొప్పున ఉపాధ్యక్షులను, ఇద్దరు ప్రధాన కార్యదర్శులను, ముగ్గురు కార్యదర్శులను, ఒక అధికార ప్రతినిధిని నియమిస్తారని సమాచారం. జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల నుంచి ఇంతే సంఖ్యలో సభ్యులు ఆ కమిటీలో ఉంటారని తెలిసింది. ఈ పదవుల్లో నియమించేందుకు ఎవరు అర్హులో, మొదటి నుంచి పార్టీలో ఎవరు పనిచేస్తున్నారో, ఎవరు చురుకుగా వ్యవహరిస్తున్నారో పరిశీలించి పేర్లను తీసుకున్నట్లు సమాచారం. కొత్త కమిటీలను వేసి పాత అధ్యక్షులను కొనసాగించే కంటే అధ్యక్షులను నియమిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. -రేసులో పలువురు నాయకులు

రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడిగా పలువురు రేసులో ఉన్నారు. కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్‌రెడ్డి,బండగ్‌పేట మున్సిపల్ చైర్మెన్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి,చేవెళ్ల నియోజకవర్గం పోటి చేసి ఓడిపోయిన అభ్యర్థి భీం భారత్,యోగేశ్వర్‌రెడ్డిలు డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నవారిలో ఉన్నారు. వీరిలో చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నాయకులను కార్యకర్తలను సమన్వయపర్చుకుని జిల్లాలో పార్టీని ముందుకు తీసుకువెళ్తామని చెబుతున్నట్లు సమాచారం.వారికి రాహుల్‌గాంధీ కోర్ కమిటీలో, ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీక్షినాటరాజన్ టీంలో పని చేసిన వ్యక్తిగా కు టీపీసీసీ, ఏఐసీసీ పెద్దలతో ఉన్న పరిచయాలు కలిసి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.ఈ నేపథ్యంలోనే ఇప్పటి వరకు ఏ నామినేటెడ్ పోస్టు పెద్దగా భర్తీ కాలేదు. నియమించలేదు. డీసీసీ అధ్యక్ష పదవికి పోటీ పడుతన్నవారిలో జిల్లా ఇంచార్జీ మంత్రి ఎవరికి మద్దతు ఇస్తారో, ఎవరు పైచేయిగా నిలిచి తమ వారికి పదవి ఇప్పించుకుంటారో తేలాల్సి ఉన్నది.మరోపది రోజుల్లో నామినేటెడ్ పదవులు...ఉమ్మడి జిల్లాలో నామినేటెడ్ పదవులు ఎవరికి ఇవ్వాలి అన్న విషయంలో ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షినాట రాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు ఇప్పటికే ఎమ్మెల్యేల నుంచి జాబితాలు అందాయని తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా జాబితా ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. నామినేటెడ్ పదవుల విషయంలో చర్చించి జాబితాలను మీనాక్షి నాటరాజన్‌కు అందజేసినట్లు తెలిసింది. త్వరలోనే ఆమె ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడితో కలిసి నియామకాలను ఖరారు చేస్తారని సమాచారం.

# ఫైర్‌సేఫ్టీకి తూట్లు !

**☛ నిబంధనలకు నీళ్లు**
**☛ అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు శూన్యం**
**☛ షాపింగ్ కాంప్లెక్స్, ఆసుపత్రి, విద్యాసంస్థల యాజమాన్యాల ఉదాసీనత**




**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
సంపాధనే ధ్యేయంగా పెట్టుకున్న పలు వ్యాపార సంస్థలు నిబంధనలకు నీళ్లొదులుతున్నాయి. అగ్ని ప్రమాదాల నివారణకు నామమాత్రపు చర్యలు చేపడుతూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నాయి. ఇరుకు గదులు మొదలుకుని అనేక బహుళ అంతస్తులలో ప్రమాదాలు జరిగితే విలువైన ప్రాణాలు అగ్నికి ఆహుతి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. చేతులు కాలిన తర్వాత ఆకులు పడితే లాభం ఉండదని, ప్రమాదాలు జరుగక ముందే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పలువురు హెచ్చరిన్నారు. జిల్లాలో ప్రధాన పట్టణాలైన వికారాబాద్, తాండూరు, కొడంగల్, పరిగి కేంద్రాల్లో పలు వాణిజ్య, వ్యాపార సముదాయాలు నిబంధనలకు నీళ్లొదిలి నిర్మించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు, నర్సింగ్ హోమ్, ఆసుపత్రులు, సినిమా హాళ్ల, బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకులూ ఫైర్ సేఫ్టీపై పెద్దగా ధ్యాస పెట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఈ కేంద్రాలకు అనుమతులు ఇచ్చే ముందు పలు నిబంధనలపై అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పలువురు అంటున్నారు. ఆయా వ్యాపార కేంద్రాలలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఫైర్ సేఫ్టీ పరికరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలి. కాలేజీలు, కళ్యాణ మండపాల నిర్వాహకులు కూడా తప్పరిసరిగా ఫైర్ సేఫ్టీ పరికరాలను అమర్చుకోవాలి. కానీ జిల్లాలో కనీసం 80 పైగా కేంద్రాలలో నిబంధనల ప్రకారం ఫైర్ సేఫ్టీ పరికరాలు అమర్చు లేదని, భవన నిర్మాణాలను నిర్మించలేదని సమాచారం. 18 విద్యాసంస్థల నిర్వాహకులూ నిబంధనలకు మంగళం పాడిపట్లు విమర్శలు వస్తున్నాయి. నాలుగు ప్రైవేటు జూనియర్ కాలేజీల కు, 20 కళ్యాణమండపాల నిర్మాహకులూ ఎలాంటి ముందుస్తు చర్యలు చేపట్టలేదని తెలిసింది.

అగ్ని ప్రమాదం సంభవిస్తే ఫైర్ ఇంజన్ భవనం చుట్టూ తిరిగే విధంగా ఖాళీ ప్రదేశం ఉంచాలి. కనీసం సిబ్బంది బయటి నుంచి మంటలు ఆర్పేందుకు వీలుగా ఖాళీ స్థలం ఉండాలి. ప్రతి గదికి ఆటోమెటిక్ మోటారు ద్వారా నీటిని సరఫరా చేస్తూ మంటలు ఆర్పే కనెక్షన్ ఏర్పాటు చేయాలి. ప్రమాదం జరిగిన వెంటనే మంటలు ఆర్పివేసే విధంగా చర్యలు చేపట్టాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడితే డీజిల్ ఇంజన్ ద్వారా మంటలను ఆర్పే విధంగా ఆటోమెటిక్ పద్ధతిలో నీటి సరఫరా జరగాలి. ఇలాంటి విధానాన్ని ఏర్పాటు చేసుకుని స్థానిక అగ్నిమాపక కేంద్ర అధికారుల ద్వారా నిరభ్యంతర సర్టిఫికేట్ (ఎన్‌వోసీ) పొందాలి. ఒకసారి ఎన్‌వోసి పొందితే ఐదేళ్ల తర్వాత రెన్యువల్ చేసుకోవాలి. పెద్ద కాంప్లెక్స్‌లకు, విద్యాసంస్థల, కళాశాలల, ఆసుపత్రులకు జిల్లా స్థాయిలో ప్రాంతీయ అగ్నిమాపక అధికారులు ఎన్‌వోసి ఇస్తారు. ఈ ఆధునిక పరికరాలను ఏర్పాటు చేసుకోవాలంటే రూ.లక్షల్లో వ్యయమవుతుంది. దాన్ని ఎందుకు భరించాలన్న స్వార్థంతో పలువురు వ్యాపారులు నిబంధనలకు పాతర వేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు తరచూ పర్యవేక్షించి చర్యలు చేపట్టాలని అంటున్నారు. ఇలాంటి వ్యవహారాల్లో మధ్యవర్తులు తలదూర్చకుండా నిబంధనలను అమలు జరిగేలా చూడాలని కోరుతున్నారు.

# ఆచరణకు నోచుకోని షాపింగ్ కాంప్లెక్స్

**-చిరువ్యాపారులపై అద్దెల భారం**
**-వినియోగించక ప్రభుత్వ ఆదాయంకు నష్టం**
**-వాణిజ్యకేంద్రంలో ప్రభుత్వ స్థలాలతో శాపం**
**-దుకాణాల కొరతతో రోడ్లపైనే చిరువ్యాపారం**
**-కోర్టు స్టేతో ఆచరణకు బ్రేక్**



మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రతిపాదించిన దుకాణ సముదాయ స్థలం

**ఆమనగల్లు, ఆగస్టు1, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలో షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణం అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. రాజీకీయ పార్టీలకు ఎన్నికల హామిలుగా పనికొస్తున్న కాంప్లేక్స్... చిరు వ్యాపారులకు మాత్రం కలగానే మిగిలిపోతున్నది. రహదారి అభివృద్ధి కొరకు దబ్బాలు కోల్పోయి రొడ్డున పడ్డ చిరువ్యాపారులు దశాబ్దాల పాటు పాలకుల చుట్టూ ప్రదక్షిణలు చేసిన నేటికి వారి కోరిక మాత్రం తీరడంలేదు. పాలకులు మారుతున్నారు...ప్రభుత్వాలు మారుతున్నాయి, కానీ పేదోడి ఆశలు మాత్రం అడియాశలుగా మిగిలిపోతున్నాయి. పట్టించుకోవలసినిన పాలకులు, బాధ్యత కల్గిన అధికారుల ఉదాసీనత షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణం ముందుకు సాగడం లేదు. దీంతో వ్యాపారులతో పాటు ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూరు తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో పట్టణంలో దుకాణాల కొరత ఏర్పడి మధ్య, దిగువ తరగతి వ్యాపారస్థులు అద్దెలభారాలతో ఆర్థికంగా చితికిపో తున్నారు. వివరాలలోకి వెళితే...నాలుగు మండలాలకు ముఖ్య పట్టణంగా పేరుగాంచిన ఆమనగల్లు మండల కేంద్రం వ్యాపారపరంగా ఎంతో పేరుగాం చింది. నియోజకవర్గంలోనే ఇక్కడ వర్తక వాణిజ్యం ఎక్కువగా జరుగుతుందని ఖ్యాతి చెందింది. ఆమనగల్లు మండలంతోపాటు కడ్తాల, మాడ్గుల, తలకొండపల్లి, వెల్దండ మండలాల ప్రజలు ఎక్కువగా ఆమనగల్లు పట్టణంపై ఆధారపడుతుంటారు. దీంతో ప్రజలకు అవసరమైన అన్ని వస్తువులు ఇక్కడ అందుబాటులో ఉంటాయనే ప్రజల విశ్వాసం. కాగా పట్టణంలో ముఖ్య వాణిజ్య కేంద్రం ప్రాంతంలో ఎక్కువగా ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. స్థలాలు వృధాగా ఉండడంతో చుట్టు ప్రక్కల దుకాణాల కొరత కనిపిస్తుంది. మండల పరిషత్ కార్యాలయం, జిల్లా పరిషత్ పాఠశాల, బస్టాండ్ స్కూల్, షాద్‌నగర్ రోడ్డు వైపు మండల పరిషత్‌కు చెందిన విలువైన స్థలాలు ఉన్నాయి. దీంతో ఇక్కడ దుకాణా ల ఆవశ్యకత ఎంతగానో ఏర్పడింది. ఈస్థలాల్లో షాపింగ్ కాంప్లేక్స్ నిర్మిస్తే చిరువ్యాపారులకు దుకాణాల కొరత తీర్చడంతోపాటు, ప్రభుత్వ ఖజానాకు ఆర్థిక ఆదాయం అందించవచ్చు. కాగా పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ఉన్న విలువైన స్థలంలో షాపింగ్ కాంప్లేక్స్ నిర్మించాలని రెండు దశాబ్దాల క్రితం నాటి పాలకులు జిల్లా పరిషత్‌కు ప్రతిపాదించారు.

మిగతా 3లో..

# అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు

## -అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ధారూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:**
అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోనీ రైతు వేదికలో లబ్ధిదారులకు మంజులైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలకు తెల్ల రేషన్ కార్డు ు ఆధారంగా తీసుకుంటారని, పేదలకు రేషన్ కార్డు ఉంటే ధైర్యం అన్నారు. నెలసరిగా వచ్చే సబ్సిడీ బియ్యంతో కడుపు నిండా అన్నం తిన్నారని, కానీ గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అని మండిపడ్డారు. కొత్త రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తుల ు చెత్త బుట్టలో వేశారని అన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న, అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డుల ు మంజూరు చేస్తున్నదిని చెప్పారు. అదేవిధంగా రేషన్ కార్డులు ఇవ్వడం కూడా నిరంతర ప్రక్రియ,దరఖాస్తు చేసుకున్న వారందరికీ కార్డులు మంజూరు అవుతాయి హామీ ఇచ్చారు. దేశంలోనే మొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా అందిస్తున్నారని గుర్తు చేశారు. కోట్ పల్లి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ.90 కోట్లు మంజూరు అయ్యాయని,అనంతగిరి గుట్ట ను సుమారు 1,000 కోట్లతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది అని అన్నారు. దీనితో రెండు నుండి మూడు వేల మందికి ఉద్యోగ అవకాశాలు స్థానికులకు ఉపాధి లభిస్తుందన్నారు. అందరి సహకారంతో వచ్చిన ఏడాదిన్నర లోనే ఇన్ని మంచి సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప నులు చేయగలిగామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ సుదర్శనం, తహసిల్దార్ సాజిదా బేగం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరసింహులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్సింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ హ నుమంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రాములు, ఎస్.కె ఆశమ్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.



కొత్త రేషన్ కార్డులను అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

# సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి





జిల్లా సమావేశ మందిరంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, 1ప్రభాతవార్తః**
వర్షాకాలం దృశ్యా సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, రెవెన్యూ,వైద్య,విద్య శాఖ,ఇతర జిల్లా అధికారులతో ప్రభుత్వ భూముల పరిరక్షణ,వర్షాకాలం వల్ల సంబించే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా,విజయేందర్‌రెడ్డిలతో కలిసి ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రాలు,విద్యా సంస్థలు,అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు తమ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.15వ ఆర్థిక కమీషన్ ద్వారా కేటియించబడిన నిధులను వినియోగించుకుని జిల్లాలో ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను చేపట్టాలన్నారు.వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగునీరు నిల్వ ఉండకుండా దోమల నివారణ నిమిత్తం ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని డెంగ్యూ,మలేరియా జ్వరాలు ప్రబలకుండా క్రమం తప్పకుండా ఫీవర్ సర్వేలు నిర్వహిస్తూ ర్యాపిడ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించాలని సంబందిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో నూతనంగా నడుపబడుతున్న పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాలు సత్వరమే కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.రైతులకు సబ్సిడీపై అందిస్తున్న ఎరువులను పక్కదారి పట్టకుండా కొరత లేకుండా అందిచడానికి మండల స్థాయాలో అధికారులు ఫర్టిలైజర్స్ షాపులను ప్రతి వారం తనిఖీలు చేయాలని ఎరువుల నిల్వల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించాలని తెలిపారు.నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్స్ పథకం కింద అర్హులై ఉండి 60 సంవత్సరాల లోపు మృతి చెందిన ప్రతి రైతుకు 20 వేల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో భూ భారతి ద్వారా స్వీకరించిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న ఇళ్లలో ఉండే వారికి ప్రభుత్వం జి ప్లస్ 3,4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించేందుకు తగిన స్థలాలను గుర్తించి నివేదిక లను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ,ఆర్‌డిఓలు ఉపేందర్‌రెడ్డి,శ్యాం ప్రకాష్,తహశీల్దార్లు,మున్సిపల్ కమీషనర్‌లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ పద్ధతిలో సాగు భలే బాగు

**-విభిన్న పంటలతో దండిగా ఆదాయం**
**-టేకుల్‌కోడ్ ఆదర్శ రైతు రజితమ్మ**

**కొడంగల్,అగష్టు 1ప్రభాతవార్త**
సేంద్రీయ పద్దతిలో విభిన్న పంటలను సాగుచేస్తు ఆదర్శంగా నిలుస్తున్నారు మండల పరిధిలోని టేకుల్‌కోడ్ గ్రామానికి చెందిన బొందెంపల్లి రజితమ్మ 56 ఏళ్ళ వయస్సులోను గత 35 సంవత్సరాలుగా వ్యవసాయ రంగంలో నిష్టతో కొనసాగుతూ తనకున్న 9 ఎకరాల భూమిని స్దిరమైన,విభిన్న పంటలతో కూడిన ఆదర్శ వ్యవసాయ వ్యవస్దగా అభివృది చేసుకున్నట్లు రజితమ్మ తెలిపారు.గతంలో పత్తి,కందిపంటల సాగు చేయగా ప్రస్తుతం వాణిజ్య పంటల సాగుకు మొగ్గు చూపిస్తున్నారు.అమె అనుసరిస్తున్న పంటల నమూనా వివరాలను పరిశీలిస్తే రూ.50వేల పెట్టుబడితో రెండు ఎకరాల్లో మామిడి తోట గత మూడు సంవత్సరాల క్రితం నాటిన ఈ తోట దిగుబడి దశకు చేరుకుంటుందన్నారు.అలాగే రూ.ప్రభుత్వ సబ్సీడీతో రూ.30వేలతో రెండు ఎకరాల్లో అయిల్ ఫామ్ వానాకాలం 2025లో నాటిన అయిల్ ఫామ్ దీర్ఘకాలిక ఆదాయాన్ని అందించే లక్ష్యంతో చేపట్టిన ప్రగతిశీల చర్య అన్నారు.మరో 2 ఎకరాల్లో రూ.25వేల పెట్టుబడితో సేంద్రీయ వరి రసాయనాల ప్రయోగం లేకుండా సేంద్రీయ పద్దతిలో సాగు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సారి కొత్తగా మరో 2 ఎకరాల్లో రూ.40వేల పెట్టుబడితో పసుపు సాగుచేస్తు అధిక విలువ కలిగిన వాణిజ్య పంటగా పసుపును సాగు చేస్తున్నట్లు వివరించారు.మిగిలిన ఒక ఎకరాలో రూ.10వేల ఖర్చుతో కూరగాయలు(బీన్స్,వంకాయ,దోసకాయ,ఉల్లిపాయలు) సీజనల్,మార్కెట్ డిమాండ్ ఆధారంగా సాగుతో ఆదాయం పొందినట్లు చెప్పారు.రజితమ్మ వ్యవసాయ విధానాన్ని ఏఓ తులసి,ఏఈఓ దేవేందర్‌లు పరిశీలించారు. పంటల సాగు విధానంపై వ్యవసాయ అధికారులకు రజితమ్మ వివరించారు.సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తు తానే పెంచుకున్న 2 ఎద్దులు,3 గేదెల నుంచి వచ్చే రైతుబడిను ఉపయోగించి వరి,కూరగాయలు సాగు చేస్తున్నట్లు తెలిపారు.ఎద్దుల సహాయంతో సాగు పనులు నిర్వహించడం వల్ల మట్టిలో తేమ,జీవక్రియలు మెరుగవుతాయని,పాలు,కూరగాయల అమ్మకం ద్వారా రూ.40వేల వరకు ఆదాయాన్ని పొందుతున్నట్లు వివరించారు.అయిల్ ఫామ్ నాటడం ద్వారా భవిష్యత్తులో స్దిరమైన ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.అలాగే వరి,కూరగాయల్లో సేంద్రీయ సాగు ద్వారా మట్టిమణువు మెరుగుపడుతుందని,పర్యావరణానికి హానికరం కలుగకుండా వ్యవస్దాను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు.

మిగతా 3లో..

## నూతన ఎపిఎంగా బాధ్యతలు చేపట్టిన జయమాలిని



ఏపీఎంను సన్మానిస్తున్న వీవోఏ సంఘం సభ్యులు

షాద్‌నగర్ ఆగస్టు1, ప్రభాతవార్త,

ఫరూఖ్‌నగర్ మండల మహిళా సమాఖ్య నూతన ఏపీఎంగా జయమాలిని శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల వీఓఏ యూనియన్ ఆధ్వర్యంలో శాలుతో సన్మానించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, కార్యదర్శి సులోచన, కోశాధికారి అలివేలు, అకౌంటెంటన, ఆపరేటర్‌లను వీవోఏ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీవోఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మొయినోద్దిన్, మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, రాజు నాయక్, లక్ష్మీ, అమరావతి, లావణ్య, సుమిత్ర, మంజుల, శిరీష, స్వప్న, మహేశ్వరి, రేష్మ, శివానీ, సరోజ, భవానీ, అనిత, లావణ్య, చిట్టి, సిబ్బంది పాల్గొన్నారు.

## బూర్గులలో బిజెపి పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక



నూతన బూత్ కమిటీ సభ్యులతో బీజేపీ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు1) :** ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామంలో బీజేపీ నూతన పోలింగ్ బూత్ కమిటీలను ఎన్నుకున్నట్లు గ్రామ బీజేపీ నాయకులు తెలిపారు. గ్రామంలో 207వ పోలింగ్ బూత్ అధ్యక్షుడిగా యాదగిరి, కార్యదర్శులుగా జంగయ్య, శ్రీశైలం, మన్ కీ బాత్ ప్రముఖ్‌గా రాజశేఖర్, లాభార్తి ప్రముఖ్‌గా వాల్ రమేష్, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్‌గా వెంకటేష్, నర్సింహ్మా, బీఎల్ఏ 2గా శేఖర్, 209వ పోలింగ్ బూత్ అధ్యక్షుడిగా యాదగిరి, కార్యదర్శిగా యాదగిరి గౌడ్, లాభార్తి ప్రముఖ్‌గా హరీశ్వర్, మన్ కీ బాత్ ప్రముఖ్‌గా కృష్ణ, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్‌గా గిరి, బీఎల్ఏ 2గా నవీన్‌లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ససుగోముల శ్యాంసుందర్ రెడ్డి, మోహన్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, చేగు సుధాకర్, హరీష్, కృష్ణ,పాల్గొన్నారు.

## క్రిమినల్ చట్టాలపై అవగాహన కార్యక్రమం



న్యాయవాదులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న మాజీ పీపీ గంతల శివయ్య

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు1) :** న్యాయవాదులకు సంబంధించిన న్యాయ శాస్త్రాలు ఒక సముద్రం లాంటివని, ఎంత చదివినా ఎంత నేర్చుకున్నా, ప్రతిరోజు కొత్త జడ్జిమెంట్లతో రూపాంతరం చెందుతూ నవీకరణ దిశ వైపు న్యాయ శాస్త్రాలు అడుగులు వేస్తున్న ఈ తరుణంలో షాద్‌నగర్ పట్టణ న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో జూనియర్ న్యాయవాదులకు క్రిమినల్ చట్టాలనూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ్రేడ్ వన్ గంతల శివయ్య ముఖ్య అతిథిగా హాజరై జూనియర్ న్యాయవాదులకు క్రిమినల్ చట్టాలపై, అందులోని బహు ముఖ్యమైన అంశాలపై రెండు గంటల పాటు వివరించారు. ఆయన చెప్పిన విషయాలను జూనియర్ న్యాయవాదులు శ్రద్ధగా విన్నారు. క్రిమినల్ చట్టాల్లోని ఏయే సెక్షన్లు ఏ విధంగా ఉపయోగపడతాయని, ఆయా అంశాలకు సంబంధించి ఏయే జడ్జిమెంట్లు అవసరం వస్తాయో వివరించారు. నిత్యం మారుతున్న చట్టాలకు అనుగుణంగా న్యాయవాదులందరు ఆయా చట్టాలపై పూర్తి విజ్ఞానవంతులై కక్షిదారులకు న్యాయం చేసే విధంగా కష్టపడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## పటేల్ రోడ్డుకు మహర్దశ



రోడ్డు పనులను పరిశీలిస్తున్న నాయకులు, కాలనీవాసులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు01) :

పట్టణంలోని పటేల్ రోడ్డు కాలనీలో ప్రధాన రహదారి దారుణ స్థితిలో గుంతలమయంగా ఉండడంతో స్థానికులు, పిల్లలు, వృద్ధులకు, వాహనదారులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు కాలనీలు, చుట్టుపక్కల గ్రామాలకు అనుసంధానంగా ఉన్న ఈ రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా మారింది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎమ్మెల్యే శంకర్, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య ప్రత్యేక చొరవతో పరిష్కారానికి అడుగులు వేశారు. మిషన్ భగీరథ లైన్ కనెక్షన్లు పూర్తి చేయడంతో పాటు, చటాన్‌పల్లి రైల్వే గేటు నుండి గ్రంథాలయం వరకు పటేల్ రోడ్డులో సుమారు రూ.1.05 కోట్ల వ్యయంతో 8.5 మీటర్ల వెడల్పుతో నాణ్యమైన రోడ్డుకు నాంది పలికారు. ఈ సందర్భంగా 20వ వార్డు కాంగ్రెస్ నాయకుడు నీరటి వాసు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాటల కంటే చేతలకే ప్రాధాన్యత ఇస్తారన్నది మరోసారి నిరూపితమైందని అన్నారు. కాలనీవాసుల తరుపున ఎమ్మెల్యే హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట గిరి, సౌండ్స్ అశోక్, గుండ్ల శ్రీశైలం, నందు, రామకృష్ణ, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

షాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం చేసుకుంది. షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంత రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కోళ్ల నర్సింలు (45) షాబాద్ లోని ఉపాధి హామీ కార్యాలయంలో విధులు ముగించుకొని స్వగ్రామానికి బైక్ పై వెళుతున్నాడు. మార్గమధ్యంలోని మోడల్ స్కూల్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న హై టెన్షన్ స్తంభానికి ఢీకొని, తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

**-ఎఐసిసి సెక్రెటరీ ,తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్**

**- ప్రజాపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు**

**- ప్రజలకు చేరువయ్యేందుకే పాదయాత్ర**

**-5,6,7 తేదీల్లో చలో ఢిల్లీ కి పిలుపు**

**పరిగి ఆగష్టు 1 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన జనహిత పాదయాత్రలో భాగంగా రెండవ రోజు ఏఐసీసీ సెక్రటరీ, తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వికారాబాద్ డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లతో కలిసి పరిగి పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో శ్రమధానం చేసి, మొక్కలు నాటారు.. అనంతరం దూది నుండి దారం తీసే ప్రక్రియను మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్యేలకు తెలియపరచారు.. అనంతరం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర సందర్భంగా పరిధిలోని ఎస్ గార్డెన్స్ లో కార్యకర్తలు నాయకులతో సమావేశాలు నిర్వహించారు.. కార్యకర్తల సమావేశంలో మీనాక్షి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడ యాత్ర తో 2500 కిలోమీటర్ల పాదయాత్ర నుంచి చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రజలతో మమేకం కావాలన్నా ఆకాంక్షతో రాహుల్ గాంధీ మార్గాన్ని చూపించారన్నారు. జాతీయ అధ్యక్షుడు ఖర్గే సూచనలతో హాత్యా ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ లాంటి కార్యక్రమాల ద్వారా పార్టీ ప్రజలకు దగ్గర అయిందని తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలు, సంక్షేమ పథకాలు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన ఎఐసిసి సెక్రటరి మీనాక్షి నటరాజన్ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

అధికారంలోకి రావడానికి కార్యకర్తలే కారణమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం,జన గణన, బీసీ రిజర్వేషన్లు వంటి నిర్ణయాలు, ప్రజా పాలనలో అందిస్తున్న పథకాలే దేశానికి తెలంగాణ మోడల్ గా రాహుల్ గాంధీ పేర్కొన్నారని తెలిపింది.. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నడుపుతూ సామాజిక న్యాయాన్ని ఆర్థిక న్యాయాన్ని అమలు చేస్తున్నారని తెలియపరిచింది.. చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చింది. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అధికారం చేపట్టడానికి కాంగ్రెస్ కార్యకర్తల బలంతోనే సాధ్యమైందని, కార్యకర్తల కృషి ,శ్రమతోనే, కాంగ్రెస్ పార్టీ ప్రజలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు అయ్యే విధంగా కార్యకర్తలు కష్టపడ్డారన్నారు.. కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడానికి కారణం సమస్యలను పరిష్కరించడానికని, కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటామని తెలిపారు.. కార్యకర్తల కష్టంతో గెలిచిన ఎమ్మెల్యేలు అందరూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలిచి వారి గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యేలకు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సమన్యాయాన్ని పాటిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సబ్సిడీ సిలిండర్ వంటి పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ వారికే, గెలుపొందే నాయకులకే టికెట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ బిల్లు అమలుకు కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఆగస్టు 5 న పార్లమెంటు, 6 వ తేదీన జంతర్ మంతర్ వద్ద ధర్నా, 7 తేదీన రాష్ట్రపతిని కలిసే కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి నాయకులు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి , మనోహర్ రెడ్డి, పర్ణికా రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

## విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకే గురుకులాలు



గురుకుల పాఠశాలలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ మను చౌదరి

**శామీర్‌పేట్1,ప్రభాతవార్తః**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు గురుకులాలు ఏర్పాటు చేసి ఉత్తమమైన విద్యను అందిస్తుందని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు.శుక్రవారం శామీర్‌పేట్‌లోని మహాత్మా గాంధీ జోయతిరావు పూలే వెనుకబడిన తరగతులు బాలుర గురుకుల పాఠశాల నిర్వహణ తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల దశలోనే విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని,దానికి అనుగుణంగా సాధించేందుకు ఇప్పటి నుండి అలవాటు చేసుకుని ఎలాంటి అవరోధాలు వచ్చినా వాటిని అధిగమించి అనుకున్న లక్ష్యాలను చేధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.విద్యార్ధి దశలో అనుకూల దృక్పదం అలవర్చుకున్నట్లయితే భవిష్యత్తు బాగుంటుందన్నారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.మొక్కలు ఎంతగానో మానవాళికి ఉపయోగపడుతాయని అన్నారు. గ్లోబల్ వార్మింగ్ నుండి మానవళిని రక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ప్రకృతి సమతుల్యత దెబ్బతినకుండా పర్యావరణాన్ని పరిరక్షంచబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రజినికాంత్,తహశీల్దార్ యాదగిరిరెడ్డి,మున్సిపల్ ఈఈ కన్నేశ్వర్,ఇన్స్‌పెక్టర్ రూపా,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ చైతన్యం కోసం యువత ముందుకు కదలాలి



**అత్తాపూర్ ఆగస్టు1,ప్రభాతవార్త :**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు స్ఫూర్తిగా తీసుకొని యువత సమాజ చైతన్యం కోసం సంఘటితంగా ముందుకు కదలాలని పుర ప్రముఖులు పిలుపునిచ్చారు. శుక్రవారం అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పతాక ఏర్పాటు కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు మాట్లాడుతూ యువత లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీలు, కమ్యూనిటీ హాల్స్ ఏర్పాట్ల ద్వారా సమాజంలో మరింత చైతన్యం తీసుకురావడానికి ముందుకు రావాలని పుర ప్రముఖులు పిలుపునిచ్చారు. డ్రగ్స్ వంటి సాంఘికదురాచారాల నిర్మూలనకు నడుం బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, మేడం రామేశ్వరరావు, నారగూడెం మల్లారెడ్డి, చని వెళ్లి శేఖర్ రెడ్డి, చేట్టి గారి నరేందర్, సోమవారం రాజ్ కుమార్, రవీందర్, నల్లింగ్ రమేష్, జయానంద రెడ్డి కాశి విశ్వనాథ్ గౌడ్ పెంటారెడ్డి , బాల్ రెడ్డి, విజయ్ కుమార్ నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ప్రణవభక్త సమాజం ప్రతినిధులు నర్సింహ, అశోక్, హరినాథ్ నేతాజీ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు రాజేందర్ , ధనుంజయ్ శ్రీశైలం బాలకృష్ణ హరి జగన్ శ్రీనివాస్ సాయినాథ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాతా భువనేశ్వరి అమ్మవారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు



శ్రీ మాతా భువనేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు1,ప్రభాతవార్తః**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గల శ్రీ మాతా భువనేశ్వరి అమ్మవారి ఆలయంలో బోనాల సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారితో పాటు అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పూజల్లో పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ రాధికాగుప్తా,జిల్లా అధికారులు తోటి ఉద్యోగులు పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా సాగి అమ్మవారికి బోనాలు సమర్పించారు.అమ్మవారి బోనాల కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా ఆలయ మర్యాదలతో నిర్వహించారు. ఎస్సీ వెల్ఫేర్ అధికారి,జిల్లా టిజిఓ అధ్యక్షులు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో బోనాల వేడుకల ఏర్పాట్లను చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు,లా ఆఫీసర్ చంద్రవతి,డిఆర్‌డిఏ సాంబశివరావు,జడ్పి సిఈఓ కాంతమ్మ,కలెక్టరేట్ పరిపాలన రాంమోహన్,జిల్లా ఉపాధి కల్పన రాధిక,బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీ లక్ష్మీ,సివిల్ సప్లై డిఎం సుగుణా బాయి,వివిద శాఖల అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన గోదారంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు

**ఘట్‌కేసర్, ఆగష్టు1, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నార్ రంగనాయకస్వామి దేవస్థానంలో ఘటాభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా చివరిరోజు నిత్యవిధి, స్వామివారి ఘటాభిషేకం, మహదాశీర్వచనం చేశారు. వేదపండితులను, అర్చక స్వాములను ధర్మకర్తలు సత్కరించారు. ఆలయంలో గత వారం రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఘటాభిషేకంతో ముగిసాయి. పలువురు దంపతులు ఆలయ కలశ, నవగ్రహ పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తిరువడందం పోరెత్తి వంశపారంపర్య ధర్మకర్తలు దంపతులకు ఆశీర్వచనం చేసి ప్రసాదం అందజేశారు.

## నల్లవాగు ప్రాజెక్టు కాల్వల్లో పూడిక తొలగింపు

సిర్గాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:

మండలంలోని నల్లవాగు ప్రాజెక్టు నుంచి పంటల సాగుకు సాగు నీరు సరఫరా అయ్యే కాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించేపనులు చేపట్టినట్లు ప్రాజెక్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నల్లవాగు ప్రాజెక్టును సందర్శించిన సందర్భంగా కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించిన విషయం పాఠకులకు విదితమే. అధికారులు కాల్వలను శుభ్రంచేస్తుండటంతోపాటు జంగల్ క్లియరెన్స్ చర్యలు చేపడుతున్నారు. కాలువలు శుభ్రం అయిన ప్రాజెక్టు నుంచి సాగునీరు పంట పొలాలకు సాఫీగా అందుతాయని చెప్పవచ్చు.

## పాదయాత్రకు బయల్దేరిన కాంగ్రెస్ శ్రేణులు

పుల్‌కల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:

అందోల్ మండల పరిధిలోని సంగుపేట నుంచి నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట వరకు గురువారం నిర్వహించిన కాంగ్రెస్ జనహిత పాదయాత్రకు ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని పుల్‌కల్, చౌటకూరు మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షినటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి సి.దామోదర్ రాజనర్సింహలు పాదయాత్ర నిర్వహిస్తుండటంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. కార్యక్రమంలో పుల్‌కల్, చౌటకూరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, నత్తి దశరథ్, జోగిపేట ఆత్మ కమిటి చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, ఈశ్వర్‌గౌడ్, గోవర్ధన్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రాం రెడ్డి, అంజయ్య, రామాగౌడ్, మోహన్‌రెడ్డి, మహేష్, చంటి రమేష్ తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

## రాష్ట్ర కాంక్రీట్ అండ్ లేబర్ యూనియన్ కమిటీల ఎన్నిక



మాట్లాడుతున్న తెలంగాణ కాంక్రీట్ అండ్ లేబర్ యూనియన్ నాయకులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు01) :** మనకు తెలిసిన ఉపాధి మీద ఇతర ప్రాంతాల వ్యక్తులు కన్ను వేశారు.. మన పొట్ట కొట్టి వాళ్ల జేబులు నింపుకుంటున్నారు.. దీనిని కలిసికట్టుగా ఎదిరిద్దాం.. మన ఉపాధిని కాపాడుకుందాం అని తెలంగాణ కాంక్రీట్ అండ్ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాకిటి నాగరాజు అన్నారు. షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు అంచరాములు ఆధ్వర్యంలో పట్టణంలో ఈ సంఘం కార్మికుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను యలిసి ప్రభుత్వ పరమైన అభివృద్ధి పనులలో స్థానిక కార్మికులకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరిగా, అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. సంఘంలో ప్రతి ఒక్కరు నిర్ణీత రేటుతో పని చేయాలని సూచించారు. జోన్‌ల వారీగా అధ్యక్ష, కార్యదర్శులను ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టామని తెలిపారు. కార్మికులకు ప్రాణాపాయం ఏర్పడినా, ఇతర సమస్యలు వచ్చినా లక్ష రూపాయల వరకు పరిహారం అందించేందుకు సంఘం సిద్ధంగా ఉంటుందన్నారు. కార్మికుల కుటుంబ సభ్యులకు లేబర్ కార్డులు, ఆయుష్మాన్ కార్డులు, సంక్షేమ పథకాలలో అర్హత వంటివి సంఘం ద్వారా చేపడుతున్నట్లు తెలిపారు.

## అక్రమ మైనింగ్‌పై జిల్లా టాస్క్‌ఫోర్స్ కొరడా

**-ఐదు ట్రాక్టర్లు, రెండు జెసిబిలు సీజ్**

**-అనమతులు లేకుండా అక్రమ రవాణ సాగిస్తే చర్యలు తప్పవు**

**-జిల్లా ఎస్‌పి నారాయన్‌రెడ్డి**



పోలీసులు స్వాధీనం చేసుకున్న జేసిబిలు, ట్రాక్టర్లు

పెద్దేముల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:

అనుమతులు లేకుండా అక్రమ రవాణ కొనసాగిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పి నారాయన్‌రెడ్డి హెచ్చరించారు. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాల్‌సింగ్ తాండా శివారులో అక్రమ ఎర్రరాయి తవ్వకాలపై జిల్లా టాస్క్‌పోర్స్ అధికారులు శుక్రవారం మెరుపు దాడిచేసి అక్రమంగా తవ్విన ఎర్రరాయిని కర్ణాటక రాష్ట్రానికి తరలించడానికి సిద్దంగా ఉన్న ఐదు ట్రాక్టర్లను, రెండు జేసీబీలను పట్టుకొని వాటిని సీజ్ చేసి, వారిపై పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేయడం జరిగిందని ఎస్‌పి నారాయన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌పి నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక, రాయి,మట్టి ఇతర ఖనిజాలను అక్రమంగా తవ్వడం, తరలించడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు.అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాదయాత్రకు తరలిన మునిపల్లి కాంగ్రెస్‌నేతలు

మునిపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:

అందోల్ నియోజకవర్గంలోని సంగుపేటనుంచి జోగిపేట వరకు జరుపతల పెట్టిన కాంగ్రెస్ జనహిత పాదయాత్రకు మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలనుండి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మండలంలోని బుధేరా చౌరస్తానుంచి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు సతీష్‌కుమార్ మాట్లాడుతూ జనహిత పాదయాత్రతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపు అయిందన్నారు. కార్యక్రమానికి తరలినవారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మాజీఎంపిపి రాంరెడ్డి, నాయకులు నర్సింహ్మాగౌడ్, వీరన్నపాటిల్, వెంకట్రాములు, నారాయణ, శంకరయ్య, సంగమేశ్వర్, వీరన్న వున్నారు.

IN THE COURT OF THE I ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJIGIRI DISTRICT, UPPAL, AT L.B.NAGAR
O.S.No. 856 OF 2025

BETWEEN:
1. Smt. Dammu Kalyani, W/o. Late Pandu Ranga Reddy. Aged about 35 years, Occ: House wife.
2. Sama Bhuvana, D/o. Late Pandu Ranga Reddy Aged about 9 years, Occ: Student.
3. Sama Siri D/o. Late Pandu Ranga Reddy. Aged about 6 years, Occ: Student.
1 TO 3 are R/o. H.No.11-3-41/15, Srinivas Nagar Parsigutta, Secunderabad.
4. Sama Yadi Reddy S/o.Late Venkat Ram Reddy Aged about 69 years, Occ:Agriculture, R/o. H.No.3-67, Motaakondur Village & Mandal, Yadadri-Bhongir District.
...Plaintiffs

AND

1. The Tahsildar, Ghatkesar Mandal, O/o. Ghatkesar, Medchal-Malkajigir District.
2. All Concerned ...Defendants

NOTICE

To
D-2) All Concerned,
WHEREAS the above-named plaintiffs filed the above suit against you and another for declaring the plaintiffs as legal heir of late Sama Pandu Ranga Reddy, in respect of below suit schedule property.

SCHEDULE PROPERTY

All that piece and parcel open plot No.50, in Sy.Nos.387, 388 and 389 part, admeasuring 167 Sq.yards or 139.62 Sq.mtrs, Sai Nikhitha Enclave, situated at Ghatkesar Village & Gram Panchayat, Ghatkesar Mandal, Medchal-Malkajigiri District, bounded by: North: Plot No. 49, South: Plot No.51, East: Plot No.29, West: 30 Wide Road.
PLEASE take notice that the suit stands posted to 18.08.2025 for your appearance. If having any objections from anybody, you are required to appear before the Hon'ble Court on 18.08.2025 at 10-30 AM in person or through an Advocate, failing which, the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE COURT //
Sd/- CH. VENKAT REDDY Advocate
Counsel for the plaintiffs
Cell No.9396693690

## అధికారులారా ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వండి ..బాధితుల ఆందోళన

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు01) :** షాద్‌నగర్ నియోజకవర్గం జిల్లేడ్ చౌదరిగూడ మండలం లాల్ పహాడ్ వద్ద గత 12 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన రెడ్ హిల్స్ వెంచర్‌పై అధికారులు విధించిన స్టేటస్కో నిర్ణయం సముచితం కాదని, వెంటనే ఆ నిబంధనను ఎత్తివేసి పేదలు కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలకు అనుమతి ఇవ్వాలని రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు మిట్టె బాల్‌రాజ్, వీరయ్య, రమేష్, జంగమ్మ, మల్లమ్మ, వీరమని, కృష్ణయ్య, నర్సింలు, పుష్పమ్మ, గోపాల్, చంద్రశేఖర్, మహేందర్, వెంకటేష్, తదితరులు పెద్దఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. 12 ఏళ్ల క్రితం రెడ్ హిల్స్ వెంచర్ ద్వారా ప్లాట్లను కొనుగోలు చేశామని, అయితే కొందరు దీనిపై దౌర్జన్యం చేసి తమకు ఇండ్ల స్థలాలలో నిర్మాణాలు జరగకుండా అన్ని విధాలుగా అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. గతంలో తమ స్థలాలను యంత్రాల ద్వారా చదును చేయించారని, అప్పట్లో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించగా కొంతమందిపై కేసులు కూడా నమోదయ్యాయని తెలిపారు. అయితే గతంలో మూడు పర్యాయాలు కోర్టులు ప్రతివాదులు కేసులు వేసినప్పటికీ అవి వీగిపోయాయని, మళ్లీ మరో కేసు వేసి కాలయాపన చేస్తున్నారని, దానిని అడ్డుగా పెట్టుకొని జిల్లా పంచాయతీ (డీపీఓ) ఏకపక్షంగా ఇళ్ల నిర్మాణం చేపట్టకుండా స్టేటస్కో విధించారని ఆరోపించారు.



ధర్నా చేస్తున్న రెడ్ హిల్స్ వెంచర్ బాధితులు

పద్మారం ప్రాంతంలో డ్యాం నిర్మాణం జరిగితే తమ ఇల్లు మునుగుతాయని అప్పట్లో భూములు అన్ని అప్పో సప్పో చేసి లాల్ పహాడ్ వద్ద రెడ్ హిల్స్ వెంచర్‌లో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేశామని పేర్కొన్నారు. ఇప్పుడు దీనిని వివాదం చేసి అధికారులు తమాషా చూస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఓ నాయకుడు తమ ఇండ్ల స్థలాల హద్దులను చెరిపేసి అజమాయిషీ చలాయించారని, దౌర్జన్యం చేశారని, ప్రస్తుతం వారే ఇదంతా కుట్ర నడుపుతున్నారని అధికారులు వారి మాటలు పట్టించుకొని తమకు ఇండ్ల నిర్మాణాలు చేపట్టకుండా నిబంధనలు విధించారని, వెంటనే ఈ నిబంధనలను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఆర్అండ్‌బి డిఇఇగా శ్రవణ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** తాండూరు సబ్ డివిజన్ ఆర్అండ్‌బి డిఈఈ గా శ్రవణ్ కు బాధ్యతలు అప్పగించారు. డివిజన్లో రోడ్డు, బ్రిడ్జి ల పనులు వేగమంతంగా సాగుతున్న నేపథ్యంలో ఖాళీగా ఉన్న ఈ పోస్ట్ ను భర్తీ చేశారు. తాండూరు మండలం బెల్కటూరు వంతెన, వికారాబాద్ రహదారి, బాగైపల్లి తాండూరు రహదారుల మారమ్మతు పనులు చురుకుగా సాగుతున్నాయని శ్రవణ్ తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పనుల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తగిన ఆదేశాలు ఇస్తున్నారని ఆయన చెప్పారు.

### ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి : కరుణాకర్ రెడ్డి



**కేశంపేట ఆగస్టు 1 ప్రభాతవార్త :** దైవాంభితతోనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిసా కరుణాకర్ రెడ్డి. మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామ శివాలయం లో గీతా పారాయణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల1వ తేది న నిర్వహించే గీతా పారాయనం విష్ణు సహస్ర నామ కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసా కవిత కరుణాకర్ రెడ్డి దంపతులు పాల్గొని కార్యక్రమానికి వచ్చిన భక్తులను ఘనంగా సత్కరించారు. అనంతరం గీతా పారాయణానికి వచ్చిన భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నర్సింహా రెడ్డి, రంగయ్య, శేఖర్, చంద్రయ్య, రాఘవేందర్, నిరంజన్, లక్ష్మయ్య, పాండు, కరుణ వెంకట్ రెడ్డి, విజయలక్ష్మి, శోభ,పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీపై ఎంపిడివో ఆకస్మిక తనిఖీ



**కేశంపేట ఆగస్టు 1 ప్రభాతవార్త**

పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లను పంపిణీ చేయాలని అన్నారు ఎంపీడీవో కిష్టయ్య. శుక్రవారం మండల పరిధిలోని పెన్షన్ల పంపిణీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం కేశంపేట మండల కేంద్రంతో పాటు , వేముల, నర్వ, సంగెం, పుట్టవాని గూడ గ్రామపంచాయతీలను ఆకస్మికంగా నిర్వహించి పెన్షన్ల పంపిణీ విధానాలను పరిశీలించారు. ప్రస్తుతం పెన్షన్లు ఫేషియల్ రికగ్నిషన్ విధానంతో జారీ అవుతున్నాయని అన్నారు . పెన్షన్ల పంపిణీ ఇప్పటికే దాదాపుగా 70 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తయ్యాయి. మిగతా పెన్షన్లను రేపటిలోగా పూర్తి చేయాలని, రేపే చివరి తేది అని బీపీఎంలకు స్పష్టంగా ఆదేశించారు. ఫేషియల్ రికగ్నిషన్ పద్ధతిలో సమస్యలు ఎదురవుతున్న లబ్ధిదారులకు తంబు (చేతి వేలి ముద్ర) ఇంప్రెషన్ లేదా పంచాయతీ కార్యదర్శి తంబు ద్వారా పెన్షన్లను అందజేయాలని ఎంపీడీవో సూచించారు. ఈ తనిఖీలో గ్రామ బీపీఎంలు, పంచాయతీ కార్యదర్శులు, సెక్షన్ అసిస్టెంట్ జయప్రకాశ్ పాల్గొన్నారు. పెన్షన్ పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా, సమర్థంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## గొర్రెలు, మేకలకు నీలి నాలుక వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



పోతుగల్ గ్రామంలో గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న పశువైద్యుడు చంద్రశేఖర్ రెడ్డి, వైద్య సిబ్బంది.

**షాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

గొర్రెలకు, మేకలకు నీలి నాలుక వ్యాధి నిరోధక టీకాలు వేయించి, ముందస్తుగా రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రేగడి దోస్వాడ, షాబాద్ పశువైద్యులు చంద్రశేఖర్ రెడ్డి, స్రవంతి లు అన్నారు. షాబాద్ మండల పరిధిలోని పోతుగల్, లింగారెడ్డి గూడా, సాయి రెడ్డి గూడా గ్రామాల్లో శుక్రవారం జీవాలకు నీలి నాలుక వ్యాధి నిరోధక టికాలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యాధులు వ్యాపించక ముందే గొర్రెలకు, మేకలకు ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గోపి, హైమావతి, బాలరాజు, కృష్ణమూర్తి, రైతులు కృష్ణ, అంజయ్య, శంకరయ్య, నర్సింలు, పాల్గొన్నారు.

### ప్రభుత్వ బడుల బలోపేతానికి సహకరించాలి



విద్యార్థులతో ఎంఈఓ లక్ష్మణ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు.

**షాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

ప్రభుత్వ బడుల బలోపేతానికి అందరూ సహకరించాలని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. షాబాద్ మండల పరిధిలో ని నాగర్ గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం గ్రామస్తులు నరేందర్ టై, బెల్టులు, విట్టల్ గౌడ్ వాటర్ ప్యూరిఫైడ్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కనుగుణంగా మౌలిక వసతులు కల్పనకు దాతలు ముందుకు రావాలన్నారు. నాగర్ గూడ పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులు, ఐడి కార్డులు, వాటర్ ఫిల్టర్ ను అందజేసిన నరేందర్, విట్టల్ గౌడ్ లను అభినందించారు. మంచి విద్యా ప్రమాణాలను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్ విష్ణు వర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి క్రిష్ణ, ఉపాధ్యాయురాలు కవిత, గ్రామస్తులు వెంకటేష్, ముక్తార్, సలీం, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ఆచరణకు నోచుకోని షాపింగ్ కాంప్లెక్స్

(మొదటి పేజీ తరువాయి)

అది నేటికి కార్యరూపనకు నోచుకోలేకపోయింది. హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి అనుసంధానంతోపాటు షాద్‌నగర్ రహదారి వైపు జిప్లస్ వన్ నిర్మాణంతో దుకాణాలు నిర్మించాలని నాటి ఎంపిపి తల్లోజు లలితవెంకటయ్య, జడ్పిటీసి కండె హరిప్రసాద్‌లు కృషి చేశారు. తుది దశకు చేరుకుంటున్న తరుణంలో కొంతమంది చిరువ్యాపారులు కొంత అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించారు. అనంతరం గత ప్రభుత్వం హయాంలో బిఆర్ఎస్ పార్టీ కీలక నేత తోటగిరియాదవ్ షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణానికి శాయశక్తుల కృషి చేయగా అక్కడ రాజకీయ క్రీనీడతో అది కార్య రూపం దాల్చలేకపోయింది. పార్టీల మధ్య సమన్వయ లోపం చిరువ్యాపారులకు శాపంగా మారిందనే ఆరోపణలు ఇక్కడ వినిపిస్తుంటాయి. కాగా రాజకీయ పార్టీలు మండల పరిషత్ షాపింగ్ కాంప్లేక్స్ ఏర్పాటును ఎన్నికల స్టంట్‌గానే వాడుకుంటున్నారు తప్ప ఎన్నికల తరువాత చిత్తశుద్ధి ప్రదర్శించలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారంలోకి రాగానే షాపింగ్ కాంప్లేక్స్ నిర్మాణాన్ని పాలకులు పట్టించుకోకపోవడంతోనే నిర్మాణానికి దాదాపు సంవత్సరాల తరబడి అవుతుందని ఆరోపిస్తున్నారు. చిరువ్యాపారుల అవసరాలను ఆసరా చేసుకున్న దుకాణాదారులు అద్దెలు పెంచేశారు. దీంతో కష్టమంతా అద్దెలకే చెల్లించవలసి వస్తుందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు పట్టించుకుని చిరువ్యాపారుల కోరిక నెరిస్తే దశాబ్దాల కల సాకారం అవుతుందని అంటున్నారు.

**ప్రభుత్వానికి ఆదాయం అందించండి....**

ఆమనగల్లు పట్టణంలో డిమాండ్ ఉన్న ప్రధాన వాణిజ్య కేంద్రం లాలోని ప్రభుత్వ స్థలాల్లో సర్కారు షాపింగ్ కాంప్లేక్స్ నిర్మిస్తే



షాద్‌నగర్ రోడ్డుకు అనుసంధానంగా ఉన్న మండల పరిషత్ స్థలం

అద్దెల రూపంలో ప్రభుత్వానికి నెలకు లక్షలు, ఏడాదికి కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుతుంది. మండల పరిషత్ కార్యాలయం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మండల పరిషత్ బస్టాండ్ స్కూల్‌తోపాటు షాద్‌నగర్ రహదారి వైపు గల మండల పరిషత్ కార్యాలయం, బిసి హాస్టల్ ప్రహారి చుట్టూ స్థలాల్లో వందల దుకాణాలు నిర్మించవచ్చని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. దుకాణ సముదాయం నిర్మిస్తే జాతీయ రహదారిపై చిరువ్యాపారుల ఆక్రమణలను అడ్డుకట్ట వేయవచ్చని, దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తదని పలువురులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. పాలకులు పట్టించుకుని ఆమనగల్లు పట్టణంలో దుకాణ సముదాయం నిర్మించాలని చిరువ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. కాగా ముందు చూపుతో ఆర్టీసీ అధికారులు బస్టాండ్ చుట్టూ దుకాణాలు నిర్మించడంతో ఆసంస్థకు నెలకు లక్షల రూపాయల అద్దెలను ఆర్జిస్తున్న విషయాన్ని ప్రజలు ఉదహరిస్తున్నారు.

## సేంద్రీయ పద్దతిలో సాగు భలే బాగు



టేకుల్‌కోడ్‌లో రజితమ్మ సాగు చేస్తున్న పసుపు పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు



రజితమ్మ సాగు చేస్తున్న అయిల్ ఫామ్ సాగు పంట

(మొదటి పేజీ తరువాయి)

సేంద్రీయ వ్యవ సాయంపై ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సూచనలు,సలహాలు పాటిస్తు సాగు చేస్తున్నట్లు రజితమ్మ తెలిపారు.ఈ సందర్భంగా ఏఓ తులసి మాట్లాడుతూ బొడెంపల్లి రజితమ్మ సమగ్ర,సేంద్రీయ,మార్కెట్ కేంద్రీత వ్యవసాయ నమూనా ఈ ప్రాంతంలో ఇతర మహిళా రైతులకు ఒక ఆదర్శంగా నిలుస్తుందన్నారు.సాంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక సుస్థిర వ్యవసాయం,గ్రామీణ మహిళా రైతులకు ఆర్థిక స్వాలంభన,ఆహార భద్రత సాధించడానికి మార్గదర్శకంగా నిలుస్తుందని ఏఈ తెలిపారు.

**సేంద్రీయ విధానంతో అధిక దిగుబడులు : రజితమ్మ**

గతంలో పత్తి,కంది పంటలను సాగు చేయగా ఎలాంటి ఆదాయం రాకపోయేదని,ప్రస్తుతం వ్యవసాయంలో సేంద్రీయ విధానంతో సాగు చేస్తే తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు పొందవచ్చని,అలాగే నూతన పంటలపై రైతులు మక్కువ చూపాలని అన్నారు.ఈ సారి కొత్తగా 2 ఎకరాల్లో రూ.40వేల పెట్టుబడితో పసుపు పంట సాగు చేస్తున్నట్లు తెలిపారు.కూరగాయల సాగుతో నిత్యం ఆదాయం పొందుతున్నట్లు చెప్పారు.

**ఆహార భద్రత సాధించేందుకు మార్గదర్శకం**

**రజితమ్మ సాగు విధానం : ఏఓ తులసి**

సాంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక సుస్థిర వ్యవసాయ,గ్రామీణ మహిళా రైతులకు ఆర్థిక స్వాలంభన,ఆహార భద్రత సాధించడానికి మార్గదర్శకంగా రజితమ్మ నిలుస్తుందని ఏఓ తులసీ అన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు

**షాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

షాబాద్ మండలం పెదవీడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పెద్దవీడుకు చెందిన రఘుపతి రెడ్డి, రవి, మల్లేష్ గౌడ్, యాదయ్య, రాఘవేందర్, సాయి, అంజిరెడ్డి, జి.శ్రీధర్ తదితరులకు అవినాష్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, మోసం చేసి, అధికారంలోకి వచ్చి ప్రజలను నట్టేట ముంచిందని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కేటీఆర్ తో కలిసి పోరాటాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్న నర్సింహారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చక్కటి దేవేందర్ రెడ్డి, బండోని అశోక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, కృష్ణయ్య, బాలరాజ్, ప్రసాద్, మాణిక్య రెడ్డి, సిహెచ్ నరేష్ , రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీ బీకే లక్ష్మీ బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షాబందన్

**షాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షాబందన్ కార్యక్రమాన్ని షాబాద్ మండలంలో షాబాద్, నాగర్ గూడ బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబందన్ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురికి లకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మకుమారీ బీకే.లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జ్ఞానం, పవిత్రత, శాంతి, ప్రేమ, సంతోషంగా ఉండి ముందుకు నడవాలన్నారు. సోదరి, సోదరుల అనుబందానికి గుర్తు రక్షాబం దన్ అని వివరించారు. ఆత్మ పరమాత్మ గురించి అందరికి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బికె. మంజుల, బికె. శకుంతల, బికె. శివకుమార్, బికె. రమేష్, బికె. శకుంతల, బికె. మంజుల, రాజయ్య, బస్వరాజ్, కృష్ణ, తదితరుల పాల్గొన్నారు.

### వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి..

**షాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఈ రోజు తిమ్మారెడ్డిగూడ గ్రామంలో వెల్స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు అవగాహన సదస్సు ను నిర్వహించారు. జాతీయ మొక్కల ఆరోగ్య యాజమాన్య సంస్థ ప్రతినిధులు ఉదయభాను, గోవింద్ కుమార్ మోర్య హాజరై పురుగు మందుల పిచికారీ చేయు విధానం మరియు పిచికారీ చేసేటప్పుడు తీసుకోవసిన జాగ్రత్తలు, డ్రోన్ పిచికారి డ్రోన్ దీదీ స్కీమ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ మండల వ్యవసాయ అధికారులు ఏవో కృష్ణమోహన్, ఏఈవో గీత, వెల్పన్ ఫౌండేషన్ సురేఖ, గ్రామ కార్యదర్శి రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ పాండు, వెల్పన్ ఫౌండేషన్ ప్రతినిధులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

### ఇళ్లు కోల్పోతున్న వారితో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం



ఇళ్లు కోల్పోతున్న వారితో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**కొడంగల్ రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** కొడంగల్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో ఇళ్లు కోల్పోతున్న వారితో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సమావేశం నిర్వహించారు. శుక్రవారం స్థానిక కడా కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్‌తో కలిసి ఇళ్లు కోల్పోతున్న 96 మంది బాధితులతో సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధిలో ఇళ్లు కోల్పోతున్న వారికి ఇంటి స్థలంతో పాటు భూమి పరిహారంను ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చట్టం ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. భూ సేకరణకు ఇటీవలే జిల్లా కలెక్టర్ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యకమ్రంలో ఎస్సై సత్యనారాయణ, ఆలయ ఈవో రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎన్.ప్రశాంత్, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### మేడ్చల్ సీహెచ్‌సీని సందర్శించిన జీవికే ఈఎంఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ రమణారావు

**మేడ్చల్, ఆగస్టు 1. ప్రభాతవార్త :** జీవీకే ఈఎంఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ జి.వి. రమణారావు శుక్రవారం మేడ్చల్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్‌లోని మౌలిక వసతు



మేడ్చల్‌లోని సీహెచ్‌సీని సందర్శించిన జీవికే ఈఎంఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ రమణారావు


లు, పేదలకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణను పరిశీలించి సమీక్ష నిర్వహించారు. పౌరులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మార్పులు, అభివృద్ధిపై చర్చించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే విదంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ డాక్టర్ మాధవీలత, డాక్టర్ దీప్తి, డిఇఓ అరుణ్, జీవీకే ఈఎంఆర్ఐ ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేంద్ర, జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి, సిబ్బంది సెల్వగణేష్, సామ్యేల్, నగిరెడ్డి, ప్రదీప్, 108 వాహన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ గడి మైసమ్మ భోనాల జాతరకు ఏర్పాట్లు

**మేడ్చల్, ఆగస్టు 1. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణ ప్రజల కొంగు బంగారమైన గడిమైసమ్మ తల్లి భోనాల ఉత్సవాలకు అంగరంగవైభవంగా ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని తహసీల్దార్ ఆవరణలోని అమ్మవారి భోనాల జాతర ప్రతి ఏడు శ్రావణ మాసంలో ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ ఏడు రేపు ఆదివారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో పాటు ఆలయ ప్రాంగణం, ప్రధాన ద్వారం వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా పట్టణంలోని జాతీయ రహదారి వద్ద పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ విద్యుత్ దీపాలతో రెండు ఆర్చ్‌లు నెలకొల్పారు. గుడికి పెద్ద ఎత్తున భక్తులు రానున్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వసతులు కల్పించారు. ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం 5 గంటలకు అమ్మవారికి అభిషేకంతో



మేడ్చల్‌లోని గడి మైసమ్మ అమ్మవారు



విద్యుత్ దీపాలతో ముస్తాబైన గడిమైసమ్మ దేవాలయం

పాటు పూజలు ప్రారంభించి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయి. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహ ఊరేగింపు, మైల భోనాలు, అర్చన తదితర కార్యక్రమలు జరుగనున్నాయి. సాయంత్రం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమానికి ఏర్పాటు చేశారు. భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ భక్త బృందం సభ్యులు కోరారు.

## ప్రజాపాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**మంచాల్ ఆగస్ట్ 1, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆరుట్ల గ్రామంలో పునాదుల వరకు నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు మొదటి విడత బిల్లుల పత్రాలను , గ్రామంలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు సన్నబియ్యం తదితర పథకాల ద్వారా పేదలందరూ లబ్ది పొందుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని నిరుపేదలు దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు, రావుల భాషయ్య, దాసరమోని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, కోరే బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్, వెదిరే రమణారెడ్డి, పంబాల బుగ్గరాములు, మాణిపాటి వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, తలారి కృష్ణ, ఎండి గాలేబ్ ,భాస్కర్ రైనా, పాండాల శ్రీనివాస్, కావలి దర్శన్ ,చిందం ఐలయ్య, ఆర్ల శ్రీకాంత్, రావుల నాగరాజు,ఎండి అశ్రఫ్ ,మంకు ప్రవీణ్, విశ్వనాథ్ చారి ,సుంకరి దానయ్య, మాణిపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఆరుట్లలో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత బిల్లులు , ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత


## అన్నారంలో 103 మందికి టిబి పరీక్షలు

**కొడంగల్,అగష్టు 1ప్రభాతవార్త**

మండల పరిధిలోని అన్నారం గ్రామంలో 103 మందికి టీబీ పరీక్షలు నిర్వహించారు.శుక్రవారం టీబీ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా అంగడిరైచూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ముశ్ర అద్వర్యంలో 103 మందికి టీబీ పరీక్షలు నిర్వహించారు.అలాగే 38 మందికి కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్స్‌రే తీయించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ దగ్గు రావడం,మెడనొప్పి,చమటలు పట్టడం ఆయాసం తదితర లక్షణాలు ఉంటే వెంటనే కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎస్‌డీ వైద్యులు అశ్వనీ,లక్ష్మీ,నిర్మల,సూపర్‌వైజర్ రహత్‌అలీ, సుశీలమ్మలతో పాటు అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### షాద్‌నగర్‌లో ఎస్‌టీఎఫ్‌ఐ జెండా ఆవిష్కరణ

**షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సంఘం పతాకావిష్కరణ కార్యక్రమం షాద్ నగర్ పట్టణం లోని ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించారు. ఫరూఖ్‌నగర్



జెండాను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ నేతలు.

మండల టీఎస్ యూటీఎఫ్ సీనియర్‌నాయకులు భీష్వ కృష్ణయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నర్సింహులు మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడమే ఎస్‌టీఎఫ్ఐ ప్రధాన లక్ష్యమని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, అలాగే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానాలను ఎన్‌ఈపీ 2020ని రద్దు చేయాలని ఈ సంఘం డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ మండల ప్రధాన కార్యదర్శి బిజిలి సత్యం, ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ, కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, వినీత్ గౌడ్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

### సీఐ బాలస్వామికి కాంగ్రెస్ నేతల సన్మానం

**ఘట్‌కేసర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డి.బాలస్వామిని కాంగ్రెస్‌పార్టీ నాయకులు సన్మానించారు. పోలీస్‌స్టేషన్‌లో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఎస్‌హెచ్ఓ బాలస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి, భద్రతల పరిరక్షణకు తమకు సహకరించాలని ఈసందర్భంగా సీఐ వారిని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కీసరగుట్ట దేవస్థానం డైరెక్టర్ సగ్గు అనిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, నాయకులు నర్సింగ్‌రావు, కేశవపట్నం అంజనేయులు, పి.శశిధరణ్, జె.నాగభూషణంచారీ, కె.సత్యనారాయణ, గోరకంటి రవీందర్, దంతూరి గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొందుర్గులో ఘనంగా బోనాల పండగ



బోనాలతో ర్యాలీగా వెళ్తున్న దృశ్యం

**కొందుర్గు ఆగస్టు1, ప్రభాతవార్త :** పోచమ్మ తల్లీ చల్లగా చూడమ్మా అంటూ భక్తులు అమ్మవారిని ప్రార్థిస్తూ బోనాలను సమర్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోచమ్మ తల్లి దేవతకు బోనాల ఉత్సవాలను నిర్వహించారు. బోనాలను పురస్కరించుకొని దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో, పచ్చని తోరణాలతో అలంకరించారు. భక్తులు ఉదయం నుండే దేవాలయానికి చేరుకొని నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కల్లు గట్టం ముందు రాగా ఆ వెంట తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో తయారు చేసిన బోనాలతో మహిళలు ర్యాలీ తరలివచ్చి ప్రదక్షిణలు చేసి భవానీ మాతకు బోనాలను సమర్పించారు. ఈ ఉత్సవాలలో శివసత్తుల పూనకాలు, యువకుల నృత్యాలు, మహిళల భక్తి పాటలు గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ సర్పంచ్ కావలి ఆదిలక్ష్మి యాదయ్య, ఆయా పార్టీల నాయకులు కందుకముల రాములు గౌడ్, ఈసరి సత్యనారాయణ, బోయ శంకర్, కె.లక్ష్మయ్య గౌడ్, చిప్ప చంద్రశేఖర్, చేవెళ్ల కృష్ణయ్య, జి.బి.కృష్ణ, రామస్వామి, పాల్గొన్నారు.

## బైక్ దొంగల రిమాండ్..2 బైక్‌ల స్వాధీనం

**ఘట్‌కేసర్, ఆగష్టు1, ప్రభాతవార్త:**

బైక్‌లను అపహరించుకుపోయి తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు పాత నేరస్థులను అరెస్ట్ చేసినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు. అంబర్‌పేట్ బతుకమ్మకుంటకు చెందిన ఆటోడ్రైవర్ చింతల మహేశ్ అలియాస్ తిక్క మహేశ్ (20), రామగల్ల శ్రీధర్ అనియాస్ నిఖిల్ (20)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వద్ద ఉన్న అశ్విజ బాలుర హాస్టల్ ముందు జూలై 7న పార్క్ చేసిన స్ప్లెండర్ బైక్ (ఏపీ20ఎజె-9394), భువనగిరిలోని టీటైమ్ ముందు నిలిపి ఉంచిన గ్లామర్‌బైక్ (టిఎస్09ఎఫ్‌హెచ్-6557)లు దొంగలు అపహరించుకుపోయారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరిపిన క్రైమ్ పోలీసులు విచారణ పూర్తి చేసి మహేశ్, శ్రీధర్‌లును నిందితులుగా నిర్దారించారు. నిందితుడు మహేశ్‌పై గతంలో ఎల్‌బినగర్, ఉప్పల్, నల్లకుంట, అంబర్‌పేట్, ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు ఉండగా మరో నిందితుడు శ్రీధర్‌పై ఘట్‌కేసర్, ఓయూ, అంబర్‌పేట్ పీఎస్‌లలో కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

## కుర్మ సంఘం భవనానికి స్పీకర్ శంకుస్థాపన



కుర్మ సంఘం భవనానికి శంఖుస్థాపన చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1, ప్రభాతవార్త ః**

మున్సిపల్ పరిధిలోని బిల్లదాకలలో సిడిపి(ఎమ్మెల్సీ)నిధులు రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే కుర్మ సంఘం భవనానికి శుక్రవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శంఖుస్థాపన చేశారు. కుర్మ సంఘం భవన నిర్మాణానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి కోటి రూపాయల ు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పంచాయత్‌రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, ఆర్టిఏ సభ్యులు జాఫర్, మాజీ ఎమ్మెల్సీ, కుర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం, గొర్రె కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సదానందం, కుర్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్రలో మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు

**యాచారం ఆగస్టు1, ప్రభాతవార్త..**

జనహిత పాదయాత్రలో పాల్గొన్న యాచారం మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యకర్తల ఉద్దేశించి సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజలను నేరుగా కలుసుకోవడానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కొనసాగుతున్నదన్నారు. జనహిత పాదయాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా పాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాలను జనంలోకి తీసుకెళ్లాలని వారి విలువైన సూచనలు సలహాలు అందజేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిరుపేదల సంక్షేమం కోసం అర్హులైన అసలు సిసలైన వారికే సంక్షేమ పథకాలు అందుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. జనాభా ప్రతిపాదికన హైదరాబాద్ శివారులైన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంత్రి పదవి ఎమ్మెల్యేకు ఇవ్వాల్సిందేనని కోరారు. ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే జనాభా అధికంగా ఉన్న సందర్భంగా అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభా ప్రతిపాదికన అధికంగా ఉన్నారని గుర్తించి కేవలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే 42 శాతం రిజర్వేషన్ల కు ప్రతిపాదనలు వెళ్లి కార్యరూపం దాల్చునుందనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నోళ్ళ యాదయ్యకు పితృవియోగం

**యాచారం ఆగస్టు 1 ప్రభాతవార్త :**

యాచారం మండలం మాల్ గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ మామ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కర్నాటి రమేష్ గౌడ్ బీఆర్ఎస్ నేతలు కలిసి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నీవాళ్లు అర్పించారు. చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యలను పరామర్శించి ఓదార్చారు.

## తమ్మలోనిగుడా గ్రామపంచాయతీని పరిశీలించిన ఎంపిడివో



పింఛన్‌దారులతో ఎంపిడివో గ్రామపంచాయతీ కార్యదర్శి

**యాచారం ఆగస్టు 1 ప్రభాతవార్త :**

యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని నర్సరీలు పింఛన్ల పంపిణీ తదితర అంశాలను ఎంపీడీవో రాధా రాణి శుక్రవారం పరిశీలించారు. తమ్ములనిగూడ లోని గ్రామ పంచాయతీని రికార్డులను తనిఖీ చేశారు. పింఛన్దారులతో ముఖాముఖి గా వివరాలను అడిగి సేకరించారు. పింఛన్దారులకు ఇబ్బంది పెట్టరాదని సూచన చేశారు. నర్సరీలలో మొక్కలు అన్నిటిని నాటించి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ శైలజ, గ్రామ కార్యదర్శులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల భవనం పరిశీలించిన అధికారులు..



పాఠశాల గదులను పరిశీలిస్తున్న అధికారులు

**దుద్యాల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుదురుమల్ల గ్రామ పాఠశాలలో భవనం శిథిలావస్థకు చేరడంతో పైకప్పు పెచ్చులూడి పడుతుంది. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పలుమార్లు ఉన్నత అధికారులకు తెలపగా శుక్రవారం పాఠశాల భవనము ు పంచాయతీరాజ్ ఏఈ నాగేందర్, మండల విద్యాధికారి విజయరామారావు, ఎంపీడీవో మహేష్ కుమార్ లు పరిశీలించారు. ఏఈ నాగేందర్ కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ని సంప్రదించగా అదనపు గదుల అవసర నిమిత్తం నాలుగు కొత్త గదులకు ప్రణాళిక సిద్ధం చేయాలని కడ అధికారి ఆదేశించినట్లు తెలిపారు. అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరలో మంజూరు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘుపతి, సూర్య ప్రకాశ్ రెడ్డి, యాదవ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ

**నందిగామ ఆగస్టు 1 ప్రభాతవార్త:**

నందిగామ మండలం తాటిగడ్డ తండాకు చెందిన జటావత్ కిషన్ శోభ దంపతుల కుమార్తె నందిని వివాహం నందిగామ మండల కేంద్రంలో ఉన్న ప్రిన్స్ గార్డెన్లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఉమ్మడి మహబూబ్నగర్ ఎమ్మెల్సీ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి హాజరై వధూవరులు నందినిమహిపాల్ నాయక్ లను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ముడావత్ గబ్రుచౌహన్, మాజీ ఎంపీటీసీ రమావత్ రాజునాయక్, కౌన్సిలర్లు సోమ్లా నాయక్, మాదారం నరసింహులు గౌడ్, జటావత్ విజయ్ నాయక్, గణేష్ నాయక్, పరుశురాం,పాత్లావత్ హనుమంతు, ముడావత్ రవీందర్, శ్రీనివాస్, రవీందర్, కారోబార్ జటావత్ శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో లోపాలుంటే తెలపండి : కలెక్టర్ ప్రతీక్ జైన్

**నవాబుపేట ఆగస్టు 1, ప్రభాతవార్త :**

మండలంలో నిర్మాణాల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో ఏదైనా సాంకేతిక పరమైన సమస్యలు ఏర్పడితే వెంటనే తనకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిభా ఆశ్రమ పాఠశాల వద్ద నిర్మాణం జరుగుతున్న భవనం పనులను, ఆదర్శ పాఠశాల భవనంలో నిర్వహిప్తున్న మరమత్తు పనులను, మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళ బిల్లుల చెల్లింపు ఏదైనా సమస్య ఏరపడితే వెంటనే తనకు తెలియజేయాలని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనుల్లో వేగం పెంచాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాభోదనతో పాటు మెను ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారాన్ని అంధించాన్నారు. ఎప్పకప్పుడు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. కేజీబివి పాఠశాలలోని తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థినీలతో మాట్లాడారు. విద్యార్థులు విధిగా ఆంగ్లంలో నిత్యం మాట్లాడటం అలవరుచుకోవాలని దీంతో అనర్గళంగా మాట్లడగల సామర్థ్యం వస్తుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినీలకు నోటు పుస్తకాలను అంజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బుచ్చయ్య, ఎంపిడివో అనురాధ, ప్రిన్స్‌పాల్ కృష్ణకుమార్, ఎస్‌వో శ్రీలత, కార్యదర్శి నవనీత తదితరులు పాల్గొన్నారు.



విదార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

## యాచారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**యాచారం, ఆగస్టు1, ప్రభాతవార్త :**

ఐసిడిఎస్ ఇబ్రహీంపట్నం ప్రాజెక్ట్ పరిధిలోని యాచారం గ్రామంలో శుక్రవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సిడిపిఓ వినీతాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ..స్థిరమైన మద్దతు ఇచ్చే వ్యవస్థలను ఏర్పరిచి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహనికి ప్రాధాన్యత ఇద్దాం అను అంశాన్ని ఈ సంవత్సరం 2025 తల్లిపాల వారోత్సవాల సందేశంగా ప్రకటించడమైందన్నారు. తల్లిపాలు శిశు ఆరోగ్యం , జీవన రక్షణకు అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి పిల్లలల్లో విరేచనాలు, న్యూమోనియా వంటి వ్యాధుల నుండి రక్షణనిస్తుందని తెలిపారు. అధిక బరువు, మధుమేహం వంటి సమస్యలకు తక్కువగా లోన వుతారు. తల్లిపాలతో పెరిగే పిల్లల్లో మేధస్సు ఎక్కువగా ఉంటుందని కావున పుట్టిన గంటలోపే తల్లి పాలు ఇవ్వాలని సూచన చేశారు. బిడ్డకు రెండు సంవత్సరాల వచ్చే వరకు తల్లిపాలు ఖచ్చితంగా ఇవ్వాలిని, దాని తో పాటు 6నెలలు నిండిన తరువాత అదనపు పోషకాహారం ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడ అని. తల్లిపాల వారోత్సవాలు ఆగస్ట్ 1వ తేది నుండి 8వ తేది వరుకు నిర్వహించీడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, వారి కుటుంబసభ్యులకు ఆవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, తులసి, అంగన్వాడి టీచర్లు అంజమ్మ, విజయ, సావిత్రి, యాదమ్మ,సుజాత, సరిత, వసంత, మంజుల, భారతి, లావణ్య, సాలమ్మ సువర్ణ, ఆశా వర్కర్, లబ్దిదారులు పాల్గొన్నారు.



యాచారం అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవంలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్లు టీచర్లు

## ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ప్రాధాన్యత : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ ఆగస్టు1, ప్రభాతవార్త, :**

ప్రజారోగ్య పరిరక్షణకే ప్రభుత్వం తొలి ప్రాధాన్యతను ఇస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆరోగ్యానికి ప్రభుత్వం భోసా కల్పిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లోని మొత్తం 62 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే శంకర్ రూ.35.28 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు వరమని, అనారోగ్యంతో ఆర్థికంగా చితికి పోయిన కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ పథకం అండగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం వేల కోట్లు ఖర్చుచేస్తుందని, వెంటనే బాధితులకు ఉపశమనం కల్పిస్తూ నగదును వారి ఖాతాల్లో జమ చేస్తుందని అన్నారు. నందిగామ మండలంలోని ఐదు మంది లబ్దిదారులకు రూ.2.23 లక్షలు, కేశంపేట మండలంలో 9 మంది లబ్దిదారులకు రూ.3.20 లక్షలు, కొందుర్గు మండలంలో 10 మంది లబ్దిదారులకు రూ.4.96 లక్షలు, ఫరూఖ్‌నగర్ మండలంలో 13 మంది లబ్దిదారులకు రూ.6 లక్షల 41 వేల 500 రూపాయలు, షాద్ నగర్ పట్టణంలో 6 మంది లబ్దిదారులకు రూ.7.21 లక్షలు, కొత్తూరులో 11 మంది లబ్దిదారులకు రూ.6.35 లక్షలు, జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో 5 మంది లబ్దిదారులకు రూ.2.41 లక్షలు, మరికొంత మందికి రూ.2.50 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అంజేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ్మ యాదవ్, వీరేష్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘు నాయక్, లింగారెడ్డిగూడ అశోక్, కృష్ణారెడ్డి, జాంగారి రవి, సీతారాం పాల్గొన్నారు.



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కొరత !

**-ఇద్దరు ఉపాధ్యాయులు, 13 మంది విద్యార్థులు**
**-రెండు నెలల నుంచి మధ్యాహ్న భోజనం బంద్**
**-సంబందిత అధికారుల పర్యవేక్షణ లోపం !**
**-బడిబాట కార్యక్రమ నిర్వహణలో అధికారులు విఫలం !!**



ఇంటి నుంచి తెచ్చుకున్న భోజనం చేస్తున్న విద్యార్థులు




తింసాన్‌పల్లి ప్రాథమిక పాఠశాల

**పెద్దేముల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా భోధనలు కొనసాగించాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నసంబందిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. పాఠశాలల అభివృద్ధి, మెరుగైన విద్యా భోధనల కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయిలు ఖర్చు చేస్తున్న ఫలితం దక్కడంలేదు, పెద్దేముల్ మండలం తింసాన్‌పల్లి గ్రామంలోనిప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు కొనసాగుతున్న పాఠశాలలో 13 మంది విద్యార్థులకు గాను ఒక హెచ్‌ఎం, ఒక ఉపాధ్యాయురాలు విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం 7 గురు విద్యార్థులకు గాను ఒక ఉపాధ్యాయురాలు హాజరు కాగా హెచ్ ఎం సేలవు తీసుకున్నారు. అయితే 5వ తరగతి వరకు కొనసాగుతున్న పాఠశాలలో, పాఠశాల పున: ప్రారంభం నుంచే మధ్యాహ్న భోజనం నిర్వహించడంలేదు. దీంతో విద్యార్థులు తమ తమ ఇండ్ల నుంచి భోజనం తీసుకొచ్చి పాఠశాలలో భోజనం చేస్తున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వహించాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్న వాటిని సంబందిత అధికారులు, ఉపాధ్యాయులు బేఖాతరు చేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తింసాన్‌పల్లి గ్రామంలో సుమారు 950 మంది జనాభాకలిగిన, పాఠశాలకు 13 మంది విద్యార్థులు రావడం గమనార్హం. బడీడు పిల్లలు బడిలో ఉండాలన్న విషయం సంబందిత అధికారులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లితండ్రులకు అవగాహన కల్పించకపోవడంతో ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళడానికి ఆసక్తి చూపుతున్నారు. బడి బాట కారక్రమం నిర్వహణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారనడానికి ఇది నిదర్శమని అంటున్నారు. సంబందిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ప్రభుత్వ పాఠశాలల పనితీరు రోజురోజుకు పడిపోవడమే కాకుండా ఉత్తీర్ణత శాతం కూడా తగ్గుతోందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలల పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మండల విద్యాదికారి నర్సింగ్‌రావు వివరణ: రెండు నెలల నుంచి మద్యాహ్న భోజనం నిర్వహించడంలేదని వివరణ కొరగా, పాఠశాలలో మద్యాహ్నభోజన నిర్వహకులుగా సుజాత పనిచేస్తుందని, 13 మంది విద్యార్థులకు గాను ప్రభుత్వం ఇచ్చె రేటు గిట్టు బాటు కాకపోవడంతో ఆమే తమ విధులకు రాజీనామచేసినట్లు తెలిపారు. విద్యార్థులకు మద్యాహ్న భోజనం కోసం కొత్త వారిని నియమించేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఆయన వివరణ ఇచ్చారు. ఇట్టి విషయంఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు.

## వంద రోజుల కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలి

**కీసర, ఆగస్టు1, ప్రభాతవార్తః**

మున్సిపాలిటీల్లో ప్రగతి, పారిశుద్ద్యం మెరుగు పరిచేందుకు ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యచరణ ప్రణాళికను పకడ్బందిగా అమలు చేయాలని దమ్మాయిగూడ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ పుష్పలత అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. వనమహోత్సవంలో బాగంగా ప్రజలకు మున్సిపల్ సిబ్బంది 15550 పూల, పండ్ల మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంటింటికి పొడి, తడి వ్యర్థాలను వేరు చేయడంపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు వీధి, పెంపుడు కుక్కలపై ఏబిసి ప్రచారం జరుగుతుందన్నారు. భూగర్బ మురికి కాలువలో మున్సిపల్ సిబ్బందితో చెత్తను తొలగించడం జరిగిందన్నారు. చెత్త ఆటోలు వచ్చినప్పుడు చెత్తను అందులో వేయాలని రోడ్డకు ఇరువైపులా ఏవరైనా చెత్తను వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. భవానీ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ ప్రజలకు, మున్సిపల్ సిబ్బందికి స్నేహ మహిళా సంఘాల మహిళలకు మెడిసిటి హాస్పిటల్ ఆద్వర్యంలో అన్ని రకాల ఉచితంగా ఆరోగ్య పరీక్షలు, మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకట్‌రెడ్డి, డిఈఈ బాలమురళి, మున్సిపల్ మేనేజర్ వెంకటేశం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ సిబ్బందికి అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్న స్పెషల్ ఆఫీసర్ పుష్పలత, కమీషనర్ వెంకట్‌రెడ్డి

## అంగన్‌వాడీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ..



ఏకరూప దుస్తులను అందజేస్తున్న అధికారులు

**దుద్యాల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆలేడ్ గ్రామంలోని అంగన్వాడి చిన్నారులకు ఎంపీవో సత్యనారాయణ ఏకరూప దుస్తుల ు అందించారు. పూర్వ ప్రాథమిక దశలో చిన్నారులు చదువు పట్ల ఆసక్తి పెంచుకుంటే, ప్రాథమిక దశలో బాగా నేర్చుకుంటారని అందుకుగా ను అంగన్వాడీ టీచర్ పూర్తిస్థాయిలో చిన్నారులకు ఆటపాటలతో, జ్ఞానాన్ని అందించాలని అన్నారు. చిన్నారుల ఆరోగ్యం పై శ్రద్ధ ఉంచాలని, వారికి మె నూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భారతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఆయ వెంకటమ్మ, కొడంగల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు శ్రీధర్ గౌడ్, నరసింహులు గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియూటిఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు




సభ్యత్వ నమోదులో పాల్గొన్న పీఆర్‌టీయూ సంఘం నాయకులు

**ధారూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

ధారూర్ పిఆర్టియూటిఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల పరిధిలోని ము న్నూరు సోమరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ముఖ్యతిథిగా పిఆర్టియూటిఎస్ జిల్లా అధ్యక్షులు కడియాల చంద్ర శేఖర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ,పిఆర్టియూటిఎస్ ఎల్లపుడు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం,పాఠశాల అభివృద్ధి కొరకు పాటు పడే సంఘము అని చెప్పారు. వివిధ రకాల ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ తొందరగా విడుదల చేయాలని,అలాగే పి ఆర్ సి రిపోర్ట్‌ను కమిషన్ నుంచి తొందరగా తెప్పించడానికి, త్వరగా పిఆర్‌సి 50శాతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. పదోన్నతులు షెడ్యూల్ ఇప్పించిన ఘనత కూడా పిఆర్టియూటిఎస్ కృషియే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కె.మాణిక్యం, అధ్యక్షులు మల్లికార్జున్, రాష్ట్ర కార్యావర్గ సభ్యులు, రవీందర్ రెడ్డి, గుణవంత్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, సత్యం,సుదర్శన్, అశోక్. మండల కార్యవర్గ సభ్యులు, శ్రీనివాస్, బుచ్చయ్య, నిజామోద్దీన్‌లు పాల్గొన్నారు.

## అభాగ్యుల పాలిట... ఆత్మబంధువు ఎమ్మెల్యే శంకర్



ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

**నందిగామ ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఆరేళ్ల నిరీక్షణకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ఓ కన్నతల్లికి ఊరట లభించింది. కరెంట్ షాక్ ప్రమాదంలో కొడుకుని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమెకు ఆరేళ్ల తర్వాత ఆమె నిరీక్షణకు తెరపడినట్లు అయింది. నందిగామ మండలం చేగూరు గ్రామానికి చెందిన ఫాతిమా బేగం కుమారుడు అజ్మత్ విద్యుత్ శాఖలో ఔట్ సోర్స్ కార్మికునిగా పనిచేస్తూ 2019 మే 24న విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. అప్పటినుంచి ప్రభుత్వ పరిహారం కోసం.. అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం కానరాలేదు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జోక్యంతో రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరైన చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే అజ్మత్ తల్లికి అందజేశారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లికి ఆసరాగ ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, షాద్నగర్ విద్యుత్ డిఇ శ్యాంసుందర్ రెడ్డి, ఏడి రవీందర్ లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మంకాల శ్రీశైలం, కొత్తూరు మండల అధ్యక్షుడు జి హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ యువనేత జినుగుంట్ల నవీన్ కుమార్ గౌడ్ తదితరులున్నారు.

## నేడు నందిగామలో బాల్య వివాహాలపై న్యాయ విజ్ఞాన సదస్సు

**నందిగామ ఆగస్టు 1 ప్రభాతవార్త**

నందిగామ మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు బాల్య వివాహాలపై న్యాయ విజ్ఞ్యాన అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవ సంస్థ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి




నందిగామలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పి ఆర్ టి యు ఉద్యోగ సంఘాలు.

**నందిగామ ఆగస్టు1 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యోగులకు ఉన్న పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు 2025 సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023 జూలై 1 నుండి అమలు చేయాల్సిన పిఆర్సి ఇప్పటికే రెండు సంవత్సరాలు గడిచిన నివేదిక వెలువరించకపోవడం అన్యాయమని వెంటనే పిఆర్సి నివేదికను వైరుగతపరిచి ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్తో వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు పెద్దమాల రాఘవేందర్ నందిగామ మండలం శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జ్ఞానేశ్వర్ రెడ్డి,హరి హోమ్, కొత్తూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణ అధ్యక్షులు ప్రతాప రెడ్డి,రాష్ట్ర బాధ్యులు కిష్టారెడ్డి కిష్టారెడ్డి రెడ్డి, దామోదర్ రెడ్డి,వెంకటేష్ ,జంగయ్య, సోము భూపాల్ రెడ్డి, ఆనందం, జిహెచ్‌ఎం వెంకటరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత బిల్లుల మంజూరు పట్ల హర్షం

### ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానించిన లబ్దిదారులు

**షాద్‌నగర్ ఆగస్టు1, ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసి, మొదటి విడత బిల్లులు మంజూరు చేయడంతో లబ్దిదారులు స్థానిక ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే రుణపడి ఉంటామని అన్నారు. ఇకముందు కూడా ప్రభుత్వ సహకారం పేద ప్రజలకు ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసన నాయకులు దిలీప్ కుమార్, గంగనమోని సత్తయ్య, గంద్రాతి సాయి, లబ్దిదారులు కొక్కు చంద్రమ్మ, నాగులపల్లి లక్ష్మీ, మిద్దెగూడెం శ్యామలమ్మ, గంద్రాతి శ్యామలమ్మ, తదితరులు పాల్గొన్నారు.